విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, జూన్ 2024

లో..లెవెల్ వంతెనతో ఇబ్బందులు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండలంలోని భీమునిపాడు, ఆర్.జంబులదిన్నె రహదారిలో ఇంజేడు, పెద్దయమ్మనూరు గ్రామాల మధ్యలో లో-లెవెల్ వంతెన ఏర్పాటు చేశారు. చిన్నపాటి వర్షం వచ్చిన పొలాల్లో నుండి వచ్చే వర్షపు నీరంతా ఈ వంతెనపై పారుతూ ఉంది. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో నిత్యం ఈ రహదారిలో ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు, పాదాచారులు వంతెన దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలు నీటి ప్రవాహ వేగానికి మధ్యలోనే నిలిచి పోతున్నాయి. సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని లో లెవెల్ వంతెన స్థానంలో హైలెవెల్ వంతెన నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా..

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: మండలంలోని తుడుమలదిన్నె గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ రావు మంగళవారం విధుల నుండి తప్పుకుంటున్నట్లు రాజీనామా చేశారు. సోమవారం గ్రామ సర్పంచ్ షేక్ మహబూబ్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ సంతకాలు ఫోర్జరీ చేసి ఉద్యోగం పొందినట్టు ఏపీవోకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ విధులు నుండి తప్పుకుంటున్నట్లు రాజీనామా పత్రాన్ని ఏపీవో రవి ప్రకాష్‌కు అందజేశాడు. ఆమోదం నిమిత్తం ఎంపీడీవో రఘురాంకు పంపినట్టు ఏపీవో వెల్లడించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజ్ఞా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హేమలత రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వందరోజుల మత్తుపదార్థాల మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సీఐ రమేష్ బాబు, ఎస్సై వెంకటరెడ్డి, ఫారెస్ట్ అధికారులు, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హేమలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన, కొన్న, సేవించిన తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన చేయండి..

విశాలాంధ్ర - పాణ్యం: ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన చేయకుండా శిలాఫలకాలను పగలగొట్టడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయం నందు మంగళవారం మండల వైసీపీ నాయకులు కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం నెరవేర్చాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.టిడిపి నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగించకుండా నడుచుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులను, ఫీల్డ్ అసిస్టెంట్లను,వివిధ శాఖలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందిని టిడిపి నాయకులు తొలగిస్తూ రెచ్చగొట్టే విధంగా నడుచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, వీరయ్య స్వామి, గగ్గటూరు చంద్రశేఖర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామచంద్రుడు, సత్యాలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టీడీపీ యువ నేతలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన టీడీపీ యువ నేతలు రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల తెలుగు యువత అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితర యువ నేతలు మంగళవారం విజయవాడకు వెళ్లి క్యాంప్ కార్యాలయం నందుమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించి బనగానపల్లి నియోజకవర్గం నుండి తొలిసారిగా మంత్రి పదవి పొంది చరిత్ర సృష్టించిన బీసీ జనార్ధన్ రెడ్డితో నియోజవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత కొలిమిగుండ్ల మండలం నుండి మొదటిసారిగా టీడీపీకి మెజార్టీ రావడానికి అయా గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో కష్టపడ్డారన్నారు.

LOSS OF PASSPORT

LOST MY ORIGINAL INDIAN PASS PORT NO. 47938565, DATE 24/02/2010, 1SSUED AT HYDERABAD. THE SAID LOST MY PASSPORT WHILE I AM GOING NADIGADDA TO SHYAM NAGAR STREET, NANDYAL, DATE 10-05-2024, IF ANY ONE FOUNDED SEND TO SHAIK KHADER BASHA, NANDYAL. CONTACT NO. 9440043571.

బాధితునికి న్యాయం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల : గోస్పాడు మండలం యాల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బారావు నిర్లక్ష్యం వల్ల గ్రామానికి చెందిన చెన్నయ్య ఇల్లు కూలిపోవడంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధితునికి న్యాయం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ గోస్పాడు మండల సమితి ఆధ్వర్యంలో నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, గోస్పాడు మండల కార్యదర్శి జి హరినాథ్, మండల సహాయ కార్యదర్శి జిలాని భాష, బాధితుడు చెన్నయ్య పాల్గొన్నారు. ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాల్లూరు గ్రామానికి చెందిన మట్టి చెన్నయ్య తన నివాసంలో కుటుంబంతో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న వారిని తను నివాసం పక్కనే నేగడ వెంకటేశ్వర్లు నూతనంగా తన ఇంటి నిర్మాణంలో భాగంగా బాత్రూం, లెట్రిన్‌కు సంబంధించిన గుంత కోసం చెన్నయ్య ఇంటి పునాది కింద తవ్వడ జరిగిందన్నారు. ఈ విషయంపై పలుసార్లు యాలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్బారావుకు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యం వహిస్తూ తగిన సమాధానం చెప్పకపోవడంతో లెట్రిన్ గుంతలోని నీళ్లు పునాది తడిచి మే 13వ తేదీన ఇంటి పునాది సహా కూలిపోవడంతో చికెన్ చెన్నయ్య కుటుంబీకులు నిరాశ్రాయులు అయ్యారన్నారు. గోస్పాడు మండల అధికారికి విషయం తెలిపినా స్పందించక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు కూలిన ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి బాధితునికి తగిన న్యాయం చేయాలన్నారు.

కుళాయిలకు కలుషిత నీరు వస్తోంది: సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్‌లో మంచినీటి కుళాయిలకు కలుషిత నీరు వస్తుంటే మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు కలుషితమైన నీరు త్రాగడం వల్ల డయేరియా బాధపడుతున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాలకులు, అధికారులు చెబుతున్న క్రింది స్థాయి అధికా రులు ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలపై జాగ్రత్తలు తీసుకో వడం లేదు అని అన్నారు. నందమూరి నగర్ లో నాలుగైదు రోజులకు ఒకసారి అక్కడ పైపు లీక్ అవుతోందని ఈ విషయాన్ని మునిసిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ ప్రాంతంలో కలుషిత నీరు తాగడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడితే అందుకు బాధ్యులు ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులే అన్నారు. ఇప్పటికైనా నందమూరి నగర్‌లో మునిసిపల్ అధికారులు అన్ని మంచినీటి పైపులను పరిశీలించి ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయా అక్కడ శాశ్వత పరిష్కారంలో భాగంగా లీకేజీలకు మరమ్మతులు చేసి ఆ ప్రాంత వాసులకు మంచినీటిని సరఫరా చేసి అక్కడి ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా చూడాలని ప్రసాద్ కోరారు.

నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె నియోజకవర్గం లోని ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించాలని అధికారులకు రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గత కొన్ని రోజుల కిందటనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే మండలంలోని యాగంటి పల్లె గ్రామంలో గత 30 సంవత్సరాలుగా మురికి నీరు రోడ్లపైకి చేరి ముందస్తు ప్రణాళికలు లేకుండా అధికారులు అప్పట్లో తూతూ మంత్రంగా పనులు చేయడం జరిగింది. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాశ్వత పరిష్కారం కోసం యాగంటి పల్లె గ్రామంలో ఉన్నటువంటి బ్రిడ్జిని తనిఖీ చేసి అక్కడికి అధికారులను పిలిపించుకొని వీటికి సంబంధించిన పనులను శాశ్వత పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సంబంధించిన నిధులను కేటాయించడం జరుగుతుందని అధికారులకు చెప్పడం జరిగింది. చెప్పిన మరుసటి రోజు నుండి రూ.40 లక్షల నిధులతో పనులు ప్రారంభించి ఉప సర్పంచ్ మౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ మేరకు మంగళవారం నాడు నంద్యాల జిల్లా ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్ రెడ్డి, బనగానపల్లె ఆర్ అండ్ బీ డిఈ సునీల్ రెడ్డి, ఏఈ హుసేనిలు కలిసి పనులను పరిశీలించడం జరిగింది. నాణ్యతగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యాగంటిపల్లె దస్తగిరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సానుభూతి కోసమే రెచ్చగొడుతున్నారు..

- మంత్రి బీసీని కించపరుస్తూ మాట్లాడితే సహించేది లేదు
- రోడ్డును తవ్వితే అధికారులే కేసు పెట్టారు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ప్రజల్లో సానుభూతి పొందెందుకే మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామాల్లోకి వెళ్లి రెచ్చగొడుతున్నారని టీడీపీ బనగానపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీఆర్ లక్ష్మిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని అగౌరపరుస్తూ ఏకవచనంతో కాటసాని మాట్లాడితే సహించేది లేదన్నారు. మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో ఆ గ్రామ వైసిపి నాయకుడు మల్లేశ్వర రెడ్డి అల్ట్రాటెక్ నిధులతో చేపట్టే నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి అధికారుల అనుమతి తీసుకోకుండా రోడ్డును తవ్వారని, అందుకు ఆ శాఖ అధికారులు ఆ నాయకుడితోపాటు అల్ట్రాటెక్ పరిశ్రమపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని దీనికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రాజకీయ రంగు పులమడం ఏంటన్నారు. తవ్విన రోడ్డును సోమవారం పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని నిజానిజాలను తీసుకోకుండా రాష్ట్ర మంత్రి బీసీని విమర్శించడం సరికాదన్నారు.అక్రమ కేసు మోపారని అంటున్నా మీరు చట్టాలు తెలిసి మాట్లాడుతున్నారా వైసిపి కార్యకర్తల మెప్పు కోసం మాట్లాడుతున్నారా అన్నది సందేహం కలుగుతుందన్నారు. టిడిపి క్రమ శిక్షణ గల పార్టీ అని ఎవరి మీద కక్ష సాధింపులు దాడులు ఉండవని ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తామని తెలిపారు. 2019 సంవత్సరంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వైసీపీ నాయకులు ప్రశాంతంగా ఉన్న కొలిమిగుండ్ల మండలంలో బెలుం గుహల వద్ద చింతాలయాపల్లి గ్రామ టీడీపీ కార్యకర్త ను రోడ్డుపై నరికి చంపిన హంతకులను వెంట బెట్టుకొని తిరుగుతున్నది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. సమావేశంలో కృష్ణ రంగారెడ్డి, అమర్నాథ్ రెడ్డి,ఎంవి శివరామిరెడ్డి, వివేకానంద రెడ్డి, వెంకటరామిరెడ్డి, అశ్వర్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో మహిళ దారుణ హత్య

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోనీ పాతూరు వీధికి చెందిన అట్లా శ్రీదేవి, అట్లా భాస్కర్ రెడ్డిలపై మంగళవారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. భార్యాభర్తలు ఇంట్లో ఉండగా దుండగులు ఇంటిలోకి చేరుకుని కళ్ళలో కారంపొడి చల్లి, కత్తులతో దాడి చేసి నరకడంతో ఈ ఘటనలో అట్లా శ్రీదేవి (55) మృతి చెందగా ఆమె భర్త భాస్కర్ రెడ్డి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. అట్లా శ్రీదేవి ఇటీవలే ఎన్నికల్లో తెదేపా తరువున భూమా అఖిలప్రియకు మద్దతుగా చురుకుగా ప్రచారం నిర్వహించారు. అట్లా కుటుంబంలో కొద్ది కాలంగా ఆస్తులకు సంబంధించి వివాదం నెలకొంది. అట్లా శ్రీదేవి మృతి చెందిన సమాచారం విన్న వెంటనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భర్త భార్గవరామ్, తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి లు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి శ్రీదేవి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు కారకులైన ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని వెంటనే చర్యలు తీసుకోవాలని డీఎస్పీ షర్ఫుద్దీన్‌ను ఎమ్మెల్యే అఖిలప్రియ ఆదేశించారు.

విద్యుత్ లైన్‌మెన్‌లకు కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ లైన్‌మెన్‌లకు కిట్లను పంపిణి చేశారు. నంద్యాల జిల్లా నంద్యాల ఆర్యవైశ్య సంఘం జిల్లా కమిటీ ప్రెసిడెంట్ భవనాసి నాగ మహేష్, సెక్రటరీ కాల్వ విజయశేఖర్, కోశాధికారి మామిల్ల నాగరాజు, కొత్త సుబ్బయ్య, గుబ్బ రజినీకాంత్, ఆదవేణి మురళి తన సొంత నిధులతో నంద్యాల జిల్లా టౌన్ ఎలక్ట్రిసిటీ ఏడిలు సతీష్ కుమార్, రామయ్య, రవికుమార్, ఎఇ శ్రీనివాసులు సమక్షంలో ఎలక్ట్రిసిటీ బోర్డు పట్టణంలోని అన్ని సెక్షన్లకు పనిచేసే లైన్ మేన్ లకు వర్షాకాలం దృష్టి పెట్టుకుని జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ జాగ్రత్తల కొరకు ఉచితంగా టోపీ, కటింగ్ ప్లేయర్, స్క్రూ డ్రైవర్, టెస్టర్ గల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భవనాసి మహేష్ మాట్లాడుతూ త్వరలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ఉద్యోగస్తులకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఉద్యోగస్తులు, లైన్‌మెన్‌లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేస్తా : ఫిరోజ్

విశాలాంధ్ర - నంద్యాల : మండలంలోని అయ్యలూరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్ కిట్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఇతర అతిథులుగా గ్రామ సర్పంచ్ ఆర్ ఓబులేసు, మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి, నాయకులు ప్రణవరెడ్డి, అయుబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ ఓబులేసు, టీడీపీ గ్రామ ముఖ్య నాయకుడు త్రిలింగేశ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలియపరిచారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉర్దూ పాఠశాలల బలోపేతం కొరకు, ఉర్దూ భాష అభివృద్ధి కొరకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేయుటకు తన తండ్రి, న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారూఖ్ దృష్టికి తీసుకుని వెళ్తానని తెలియపరిచారు. పాఠశాలను అభివృద్ధి దశలో తీసుకు వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి. అబ్దుల్ అజీజ్, ఉపాధ్యాయ బృందం ను అభినందించారు. ప్రధాన ఉపాధ్యాయులు సి. అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కలీముల్లాహ షబానా పర్వీన్ అఖిలభాను నాసీర, ఉర్దూ సీఆర్పీ నవాజ్ బాష, ఎన్ ఎండి ఫిరోజ్‌ని ఘనంగా సన్మానించారు. తదనంతరం ఒకటవ తరగతి నుండి 8 తరగతి వరకు మొత్తం 109 విద్యార్థులకు స్టూడెంట్ కిట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రధాని ఆశీస్సులు తీసుకున్న ఎంపీ బైరెడ్డి శబరి



విశాలాంధ్ర - నంద్యాల : ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ఆవరణలోని ప్రధానమంత్రి కార్యాలయంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. మంగళవారం ఎంపీ బైరెడ్డి శబరితో పాటు ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి, తండ్రి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తల్లి బైరెడ్డి భారతమ్మ, చిన్నాన్న బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, చెల్లెలు బైరెడ్డి శర్వానిలు కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీతో కొద్దిసేపు ముచ్చటించి, బైరెడ్డి కుటుంబం ప్రధానమంత్రితో గ్రూప్ ఫోటో తీసుకున్నారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రధానమంత్రితో నంద్యాల పార్లమెంట్ కు ఉన్న విశిష్టత, ఎంపీలుగా ఎంపికైన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పీవీ నరసింహరావు ప్రధానమంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా చేసి ఉత్తమ పార్లమెంటరియన్‌గా గుర్తింపు తెచ్చారని వివరించగా శబరి ఆ స్థాయిలో రాణించాలని ప్రధాని మోడీ శబరిని దీవించారు. తన సంపూర్ణ సహకారం నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికి ఉంటుందని ఎంపీ బైరెడ్డి శబరికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ భరోసా ఇచ్చారు.

వృద్ధుడికి కమోడ్ వీల్ చైర్ విరాళం

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని గిరినాథ్ సెంటర్‌కు చెందిన లక్ష్మీ నారాయణ అనే వృద్ధుడు చాలా కాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై వివిధ ఆపరేషన్లు చేయించుకొని నడవడానికి, కనీస అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం రెడ్ క్రాస్ దృష్టికి రాగా, గాంధీచౌక్ లోని నెరవాటి హాస్పిటల్స్ వైద్యులని సంప్రదించగా దాదాపు 12 వేల రూపాయల విలువైన కమోడు వీల్ చైర్ ని వారు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిరవాటి హాస్పిటల్స్ కు చెందిన ప్రముఖ సీనియర్ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వినోద్ కుమార్, ప్రముఖ ప్రసూతి స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ అరుణ కుమారి, రెడ్ క్రాస్ సంస్థలకు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతికుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, సెవెన్ హిల్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు రమేష్ రావు, శ్రీనివాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిషేధిత బయో ఎరువులను అమ్మరాదు

విశాలాంధ్ర - అవుకు: ప్రభుత్వం నిషేధించిన బయో ఎరువులను అమ్మరాదని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. మంగళవారం అవుకు పట్టణంలోని శ్రీనివాస ఏజెన్సీ మరియు ఎంసీఏస్ నర్సింహులు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. దుకాణాలలోని స్టాక్ బుక్స్ మరియు బిల్ బుక్స్ ను పరిశీలించారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు తప్పకుండా అందజేయాలని దుకాణ యజమానులకు సూచించారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వము నిషేధించిన బయో ఎరువులను దుకాణాలలో నిలువ ఉంచడం గాని విక్రయించడం గానీ చేయరాదని అలా చేసినచో దుకాణాల లైసెన్సు రద్దుచేసి దుకాణాల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే రైతులు కూడా బయో ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వం వారు నిషేధించిన వాటిని కొనరాదని అన్నారు.

విత్తన దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సీడ్స్ విత్తనాల దుకాణాలను వ్యవసాయ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని శ్రీరెడ్డి సీడ్స్, విష్ణుప్రియ సీడ్స్ తదితర దుకాణాలను ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల ఏడిఏలు రామ మోహన్ రెడ్డి, సుధాకర్, ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు దుకాణాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా నాణ్యమైన మంచి విత్తనాలను అందించడంతోపాటు వారికి రసీదులు ఇవ్వాలన్నారు. తహసీల్దార్ నజీర్ అహ్మద్ ఉన్నారు.

మంత్రిని కలిసిన బీసీ సంఘం నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: రాష్ట్రంలో ఉన్న బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి మంగళవారం విజయవాడలోని వ్యవసాయం సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచంన్నాయుడును కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పేద రైతులకు విత్తనాలు అందించాలని నకిలీ విత్తనాలు అరికట్టాలన్నారు. నిరు పేద రైతులకు సబ్సిడీ రుణాల ద్వారా ఆవులను గొర్రెలను బర్రెలను ఎద్దులను ట్రాక్టర్లను అందించాలని మంత్రిని కోరమన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు త్వరగా అందించాలని, బీసీ కమ్యూనిటీకి కార్పొరేషన్ సబ్సిడీ లోన్ అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు బీసీ ప్రజలకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తానని మాటిచ్చారని, ఆ మాటను ముఖ్యమంత్రి త్వరగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనకు విన్నవించడం జరిగిందన్నారు. ఎంప్లాయ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ జాకీర్ హుస్సేన్, సీనియర్ బీసీ సంఘం నాయకులు శ్రీనివాసులు, బెస్త సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చిరుత పులి దాడిలో మహిళా మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అడవిలో పచ్చర్ల గ్రామ పరిధిలో చిరుత పులి దాడిలో మహిళ మృతి చెందినట్లు అటవీ శాఖ ఉన్నతాధికారి ఈశ్వరయ్య తెలిపారు. పచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ షేక్ మెహరున్ బి కట్టెల కోసం అడవి ప్రాంతంలో కి వెళ్లినప్పుడు, చిరుత పులి దాడి దాడి చేయగా మృత్యుపాలైనదని అన్నారు. వట్టి కట్టేల కోసం అడవి ప్రాంతంలోకి వెళ్లి, ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో, వారి బంధువులు అడవిలోకి వెళ్లి గాలించగా పులి దాడిలో మృతి చెందినట్లు బంధువులు సమాచారం ఇచ్చారని అన్నారు. జరిగిన సంఘటన గురించివెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందుకున్న చలమా రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డిఆర్ఓ రాజు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.చిరుత పులి దాడిలో మహిళా మృతి చెందడంతో అక్కడి స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఎరుకలి సింహాద్రి(19) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో నివాసం ఉంటున్న పుల్లయ్య, లక్ష్మీదేవిల కుమారుడైన సింహాద్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివాహ విషయంలో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నారు.

అల్ట్రాటెక్ కంపెనీ, మల్లేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు..

విశాలాంధ్ర - బనగానపల్లె : తమ శాఖ వద్ద అనుమతి లేకుండా రోడ్డు తవ్విన అల్ట్రాటెక్ సిమెంట్ కంపెన, మల్లేశ్వర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఆర్ అండ్ బి జిల్లా ఇంజనీర్ (ఈఈ) శ్రీధర్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో శ్రీధర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ రోడ్డు ఇన్స్పెక్షన్ లో భాగంగా 22 శనివారం తేదీన కోయిలకుంట్ల రహదారి నుండి అవుకు మీదుగా తాడిపత్రికి వెళ్తూ తుమ్ములపెంట మీదుగా అంకి రెడ్డిపల్లికు చేరుకోవడం జరిగిందని అక్కడ రోడ్డుకు ఎడమవైపు 150 మీటర్లు రెండు చోట్ల ఆఫ్ మీటర్ లోతు వరకు రహదారిని తవ్వారని గుర్తించామని తెలిపారు. ఎవరు తవ్వారని విచారణ చేస్తే అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ వారు మల్లీశ్వరి రెడ్డికి రోడ్డు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చారని తెలిసిందన్నారు. ఆ రోడ్డు 15 మీటర్లు ఉన్నదని 6 మీటర్లు కట్ చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని అందులో భాగంగానే అల్ట్రాటెక్ కంపెనీ వారిపై మల్లీశ్వరి రెడ్డి పై రోడ్డు భద్రత దృష్టిలో ఉంచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కొన్ని వీడియోలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కేసు నమోదు చేయించినట్లు ప్రచారం జరుగుతున్నదని ఆ విషయం మీడియా ద్వారా తెలిసిందన్నారు. ఇందులో బిసి జనార్దన్ రెడ్డి ప్రోద్బలం ఏ మాత్రం లేదన్నారు. నియమ నిబంధన మేరకే కేసు నమోదు చేశామని తెలిపారు. ముందుగా టెలిఫోన్ డిపార్ట్మెంట్ వారు కానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారు కానీ ఇంకా ఎవరైనా రోడ్డును తవ్వాల్సి ఉంటే తప్పక తమ శాఖ అనుమతి ఉండాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ అండ్ బీ డిఈ సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బిఏ ఈ ఉసేని, తదితరులు పాల్గొన్నారు.

దవాఖానాపై దయ చూపండి..

విశాలాంధ్ర - ఆలూరు : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టుపక్కల ఉన్న 22 గ్రామాల ప్రజలు తాకిడి అధికంగా ఉంటోంది. అయితే ఇక్కడ సరైన వైద్య సేవలు లేక మెరుగైన వైద్య కోసం ఆదోని, బళ్లారి, కర్నూలు, తదితర ప్రాంతాలకు రేఫర్ చేయాల్సి వస్తోంది. కొన్ని పరిస్థితుల్లో రోగుల ప్రాణాలకు భరోసా లేకుండా పోతుంది ప్రధానంగా ఆసుపత్రి లో ఎక్సరే పరికరం ఉన్నప్పటికీ ఎందుకు అవసరమైన టెక్నీషియన్ లేక పరికరం మూలన పడటంతో గర్భినీలు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో పేద ప్రజలపై ఆర్థిక భారం తడిసి మోపుడవుతుందని పాల కులు అధికారులు చర్యలు తీసుకోవాలని వాపోతు న్నారు. వివరాల్లోకి వెళితే.. ఆలూరు ప్రభుత్వ దవాఖా నకు మండల కేంద్రంతో పాటు పరిధిలో ఉన్న 22 గ్రామాల ప్రజలు వైద్య సేవలకోసం తాకిడి ఉంటుంది. అయితే, ఇక్కడి వైద్య వ్యవ స్థను మరింత సమర్థవంతంగా పనిచేయించడంతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవు తున్నది. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రి కి రోగులు వస్తుండగా. ఇక్కడ సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడు న్నారు. సదుపాయాలు లేవని వైద్యులు ఆదోని, కర్నూలు, బళ్లారి లోని ప్రభుత్వ వైద్యాశాళ్లకుకు రేఫర్ చేస్తుండగా కొన్నిసార్లు రోగులు మార్గమధ్యంలోనే ప్రాణాలు వదులు తున్న సందర్భలు ఉన్నాయి. గతంలో హత్తిబెళగల్‌లో జరిగిన క్వారీలో జరిగిన జిలెటిన్ స్టిక్స్ పేలుడులో గాయ పడిన 11 మంది రోగులకు స్థానికంగా సరైన వైద్య సదుపాయాలు లేక మరణించిన ఘటలాలు లేవని ప్రజలు వాతున్నారు. అన్ని సేవలు అందు బాటులోకి వస్తే పరిస్థితి ఉండేది కాదని అభిప్రాయ పడుతున్నారు.

సౌకర్యాలు అంతంతే : హాస్పిటల్లో ఏన్నో ఏళ్ల నుంచి ఎంఆర్ఐ స్కానింగ్ లేక పేదలు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ ల్యాబ్ ల్లో చేయించాల్సి వస్తుండడంతో ఆర్థిక భారం పడుతున్నదని, వెంటనే ఎం ఆర్ ఐ స్కానింగ్ ను ఏర్పాటు చేసి సంభందిత టెక్నీషియను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రోజుకు అధిక సంఖ్యలో ప్రసవాలు జరుగుతున్న మాతా శిశు ఆరోగ్య కేంద్రంగా మారిన ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వామ పక్షల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి..

విశాలాంధ్ర -హెరాళ గుంద : మండలంలోని చిన్న హ్యాట గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని టీడీపీ సీనియర్ నాయకుడు, ముస్లిం మైనార్టీ నాయ కుడు డిఎస్ బాష కోరారు. ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ బి వీరభద్ర గౌడ్‌ను తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. డిఎస్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో సఖ్యత కుదుర్చుకోవడంతో రాష్ట్రానికి భారీగా నిధులు వస్తున్నాయని అందుకోసం గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించి ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు .మండలంలోని ప్రజా సమస్యలను తీర్చాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముల్లా మూయిన్, డిఎస్ నూర్, జుమ్మా సలీం, ముల్లా, బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు

విశాలాంధ్ర-పత్తి కొండ: ఆడపిల్లల చదు వు ఇంటికి వెలుగు అని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠ శాల హెచ్ఎం భ్రమ రాంబ తెలిపారు. పదండి వెళ్దాం బడికి కార్య క్రమంలో భాగంగా మంగళవారం పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణ పురవీధుల గుండా ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ,పనిలో కాదని పిలుపునిచ్చారు. ఆడపిల్లలను ప్రతి తల్లి, తండ్రి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించాలని సూచించారు. ర్యాలీలో పిల్లలు విద్య ఆవిష్యకతపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు రుక్మిణి, సునీత, చాముండేశ్వరి, పెద్ద రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేపు వినతిపత్రాలు సమర్పించండి..

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దా రులకు వినతి పత్రాలు సమర్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంపన్న గౌడ్ రైతు సంఘం నాయకులకు సూచించారు. రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున సకాలంలో నాణ్యమైన విత్తనాలు 90 శాతం సబ్సిడీకే ఇవ్వాలని, రైతులకు పెట్టుబడి సాయం గా ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇవ్వాలన్నారు. సకాలంలో పంట రుణాలు కౌలు రైతులందరికీ కవులు గుర్తింపు కార్డులు, పెట్టుబడి సాయం అందజేయాలని కోరుతూ ఈ నెల 27న అన్ని మండలాల తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని ఆయన తెలిపారు.

చైతన్య ప్రాజెక్ట్ కార్యాలయం తనిఖీ..

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : కోడుమూరు మండలం గోరంట్ల గ్రామం పరిధిలోని చైతన్య ప్రాజెక్టు కార్యా లయాన్ని మంగళ వారం తనిఖీ చేసినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో గాలిమరల నిర్మాణానికి అక్రమంగా గ్రావెల్ కంకర తరలిస్తున్నారన్న సమాచారంతో ఈ కార్యాలయాన్ని తనిఖీ చేసినట్లు వెల్లడించారు. కంకర, గ్రావెల్‌కు సంబంధించిన రికార్డులను తనిఖీ కోసం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో గనుల శాఖ విజిలెన్స్ ఏడీ బైరాగి నాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మురహరి, సిబ్బంది పాల్గొన్నారు

సమాజ స్థాపనకు కంకణబద్ధులై పని చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భారత దేశంలో సమసమాజ స్థాపన కోసం ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని సీపీఐ (ఎం) కేంద్ర కమిటి సభ్యులు ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ వద్దవున్న కార్మిక కర్షక భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఆనంద్ బాబు అధ్యక్షతన 3వ రోజు జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా స్థాయి సమావేశా నికి ఆపార్టీ కేంద్ర కమిటి సభ్యులు ఎంఏ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి హాజరై మాట్లాడారు.వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పాలకులు మారుతు న్నారు తప్ప ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేద న్నారు. పాలకులు ప్రజల సమస్య లపై దృష్టి పెట్టేలా.. ప్రజలు సుఖంగా జీవించేలా ప్రతి కమ్యూనిస్టు చేసే కృషి ద్వారానే ఈ దేశంలో సమ సమాజం సాధ్యమవు తుందని వారు తెలియజేశారు. నూతన టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ వైద్యం అందరికీ అందుబాటులో ఉందని భ్రమిస్తున్న ఈ కాలంలోనే ప్రభుత్వ లెక్కల ప్రకారం మనిషి సగటు జీవిత కాలం 67.24గా ఉందన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం కావాలి అంటే కడుపునిండా తిండి, ఆ తిండిని సంపాదించ గడానికి కావాల్సిన ఉపాధి అవసరమన్నారు. నేడు దేశంలో సంఘటిత ఆ సంఘటిత రెండు

రంగాలలోనూ ప్రజలు ఉపాధి దొరకక కుప్ప కూలుతున్న పరిస్థితి నెలకొంద న్నారు. పాలకులు వేలం వెర్రి హామీలతో ప్రజలను మభ్య పెడుతూ నెగ్గుకొ స్తున్నారని, అభద్రతాభావంలో ఉన్న ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనదేనన్నారు. ప్రజలను నిరం తరం కార్యోన్ముఖులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చైత న్యాన్ని బయట నుండి కల్పిస్తూ, సమ సమాజ స్థాప నకై కృషి చేయాలని వారు కోరారు. సమా వేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు టి.రాముడు, ఎం. రాజశేఖర్, ఎం.విజయ్, నగేష్, అరుణమ్మ, మధు, మోహన్, సీనియర్ నాయకులు ఈ పుల్లారెడ్డి, నాగేశ్వర రావు, సుభాన్, కోడుమూరు మండల కార్యదర్శి గఫూర్ మియా, ఓర్వకల్లు మండల కార్యదర్శి నాగన్న, కర్నూలు మండల కార్యదర్శి పీబీ హుస్సేనయ్య పాల్గొన్నారు.

వీరభద్ర గౌడకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - హెరాళగుంద : ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ, టీడీపీ యువ నాయకుడు గిరిమల్లేష్ గౌడ్‌ను మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు గాలి వీరభద్ర గౌడ పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలోని ఎల్లార్తి, గజ్జెహళ్లి, లింగదహళ్లి, నేరనికి, చిన్న హ్యాట, పెద్దహ్యాట ,హెబ్బగుంధ గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ, వీరభద్ర గౌడ్ తనయుడు టీడీపీ యువ నాయకుడు బి గిరి మల్లేష గౌడ్ ను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు .నియోజకవర్గాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నిధులు రాబట్టుకొని వేదావతి ప్రాజెక్టును పూర్తి చేయాలని టీడీపీ నాయకులు కోరారు .ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు తాలుకాభివృద్ధి జరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోటీడీపీ నాయకులు సాయి బేష్, సూరన్న, బాగోడి రామ, గద్దం దరగన్న, బాబు సాబ్, బిఎం హేసానుల్లా, హనుమంత రాయుడు, గుబ్బల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో చేర్పించిన సీఆర్పీఎఫ్ కన్వీనర్

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ లింగన్న తాను స్వయంగా వెళ్లి ముగ్గురు అమ్మాయిలను చేర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ లింగన్న మాట్లాడుతూ ఈ ఏడాదిలో ఇప్పటికే నందవరం, బెళగల్, ఎమ్మిగనూరు, కర్నూలె మండలాలలో దాదాపు 40 మంది పైగా విద్యార్థులను చేర్పించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. ఎమ్మిగనూరు బీసీ హాస్టల్‌లో అమ్మాయిలకు కనీస వసతులు లేవన్నారు. ఈ సంవత్సరం చాలా మంది విద్యార్థులు చేరడం వల్ల విద్యార్థులకు మరింత ఇబ్బందిగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మండల అధికారులు స్పందించాలని కోరారు. గోనెగండ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకుని, వెంటనే ప్రధానోపాధ్యాయులుకు ఫిర్యాదు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు బోయ లక్ష్మీ, నరసమ్మ, శిరీష, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలను లక్షాధికారి చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర- చిప్పగిరి: పొదుపు సంఘాల మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యమని డీఆర్డీఏ పీడీ సలీం బాష అన్నారు. ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని చిప్పగిరి వెలుగు కార్యాలయం నందు మండల వెలుగు ఏపీఎం నాగార్జున ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పొదుపు మహిళలకు జీవనోపాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ డీఆర్డీఏ పీడీ సలీం బాష హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలకు జీవనోపాధైన టైలరింగ్, కిరాణా అంగడి,ఎంబ్రాయిడింగ్ మిషన్లు, గొర్రెలు పెంపకము తో పాటు వివిధ ఉపాధి అవకాశాలపై పొదుపు మహిళలకు అవగాహన కల్పించి పొదుపు మహిళలను లక్ష అధికారులుగా చేయడం జరుగుతుందన్నారు. మండల వెలుగు ఏపీఎం నాగార్జున మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళల కొరకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించడంలోనూ, చెల్లింపులోనూ చిప్పగిరి మండలం పొదుపు సంఘాల మహిళలు కర్నూలు జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్నారన్నారు. ముఖ్యముగా పొదుపు సంఘాల మహిళలు గ్రామాలలోనూ మండల కేంద్రంలోనూ నిర్వహించే సమావేశాలలో ప్రతి ఒక్క పొదుపు సంఘం సభ్యులు

పాల్గొని పొదుపు సంఘాల అభివృద్ధితో పాటు సమస్యలను ప్రతి సమావేశంలో చర్చించు కున్నప్పుడే పొదుపు సంఘాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఇదే సూత్రంతో చిప్పగిరి మండలమును జిల్లాలోని మొదటి స్థానంలో నిలపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు శారద, రాధమ్మ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టండి - ఎమ్మెల్యే పార్థసారథి

విశాలాంధ్ర - ఆదోని: వాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి - ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గత సమీక్షలు జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో రోడ్లపై ఉన్న గుంతలను యుద్ధ ప్రాతిపదన పూడ్చాలని ఆర్ అండ్ బీ అధికారులకు సబ్

కలెక్టర్ ఆదేశించారు. ఆదోని పట్టణంలో పార్కింగ్ సమస్య ఎక్కువ ఉన్నందువలన వాటిపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని ముఖ్యంగా నో పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల న్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్థసారథి మాట్లాడుతూ ఆదోని అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచిం చారు. ముఖ్యంగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ రహదారులు ప్రభుత్వ భవనాలను త్వరగతిన గుర్తించి తక్షణమే ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు. రాబోయే రోజుల్లో అధిక వర్షపాతం పడే సూచన ఉన్నందువలన లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి ఏటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వాటిపై చర్యలు తీసుకొని అవసరమైన మేరకు కొన్ని పరిస్థితులను సుమోటో గా కంప్లైంట్ తీసుకొని శాంతిభద్రతలు పరిరక్షించా లన్నారు. ముఖ్యంగా రాజుల చెరువులో ప్రస్తుతం ఉన్న నీటిని తొలగించి వర్షపు నీటిని ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమానికి కార్యాలయపు పరిపాలన అధికారి సి ఆర్ శేషయ్య, ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి, ట్రైని డిఎస్పి ధీరజ్, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ రెడ్డి, ఆర్టీవో నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీశిర దీప్తి, ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, పోలీసు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : అంతర్జాతీయ మాదక ద్రవ్యల వ్యతిరేక దినోత్సవాన్ని రాయలసీమ విశ్వ విద్యాలయం ఎన్ఎస్ ఎస్ విభాగం వారు అధ్యక్షతగా వహించ గా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఏడాది ఇతివృత్తం మాదగాద్ర వాస్తవాలను పంచుకోండి, జీవితాలను కాపాడండి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయలసీమ కులపతి ప్రొఫెసర్ బి. సుదీర్ ప్రేమ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని వాటిని అలవాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు పాడవుతుందని వారు సూచించారు తర్వాత విద్యార్థులందరికీ చేత మాదకద్రవాల వ్యతిరేక దినోత్సవం ప్రతిజ్ఞను చేయించారు తదుపరి అడిషనల్ ఎస్పీ ఎం.నాగరాజు ఎన్ఫోర్స్మెంట్ సూపరెంట్ రవికుమార్ అసిస్టెంట్ సూపరెంట్ వినోద్ కుమార్ వారు మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే విధానాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి కృష్ణారెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ వై.హరి ప్రసాద్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి విరత్నం విజయుడు, నాగాచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అనువైన రీతిలో..

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పేద,బడుగు, బలహీన, కార్మిక, కర్షకుల పిల్లలకు అనుకూలమైన రీతిలో తక్కువ ఫీజులతో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యను బోధించడం జరుగుతుందని శ్రీసాయి భారతి విద్యాసంస్థల అధినేత బీసీ దుర్గేష్ వాల్మీకి తెలియజేశారు. మంగళవారం ఆయన విశాలాంధ్ర పత్రికతో మాట్లాడారు. పేదరికం నిర్మూలన చెందాలంటే చదువుతోనే సాధ్యమని నమ్మి పట్టణంలోని ఎస్కేడి కాలనీ 4వ రోడ్డు పిరమిడ్ ధ్యాన మందిరం దగ్గర శ్రీసాయిభారతీ విద్యాలయాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు.చదువు అనేది పంచే కొద్ది పెరుగు తుందని, ధనం అనేది పంచే కొద్దీ తరుగుతుందని వ్యత్యాసాన్ని పసిగట్టే విద్యాసంస్థలను స్థాపించడం జరిగిందన్నారు.ఎంత ఆస్తిపాస్తు లున్న చదువు లేకపోతే గౌరవం దక్కదు అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భారతదేశానికి ఖ్యాతిని తెచ్చి పెట్టడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు.చదువుకున్న గొప్పతనాన్ని ప్రతి తల్లిదండ్రి గమనించి పిల్లలను చదువుపై దృష్టి పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 7,9 తరగతులకు పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 29న ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. 8వ తరగతిలో ఖాళీ సీట్ల కోసం పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులకు జూలై 1న ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రవేశ పరీక్షకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

మహిళ బలవన్మరణం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: నగరూర్ రైల్వే స్టేషన్ నుండి ఆదోని రైల్వే స్టేషన్ మధ్య గుర్తుతెలియని మహిళ (30) ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఆదోని రైల్వే స్టేషన్ ఎస్ఐ గోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం గం,,4:10 సమయంలో కేఎం నెంబర్ 493 /10 నుండి 493/12 డౌన్ లైన్ రైల్వే ట్రాక్ వద్ద ట్రైన్ 22158 నెంబర్ గల ట్రైన్ కింద బలవన్మరాణానికి పాల్పడగా తీవ్రమైన రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలు లైట్ రెడ్ కాలర్ లెగ్గిన్స్, గులాబీ రంగు గల టావ్‌కు బ్లూ కలర్ డాట్స్, బోర్డర్ గల టావ్ ధరించిందని ఆచూకీ తెలిసినచో ఆదోని ఆర్పీ ఎస్సై గోపాల్ ఫోన్ నెంబర్ 9849157634 సంప్రదించలన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పట్ల హర్షం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకంగా తెచ్చిన భూ హక్కు చట్టంపై టిడిపి తొలి క్యాబినెట్లో రద్దుపరిచి ఆమోదం చేయటంపై భారత న్యాయవాదుల సంఘం జిల్లా కమిటీ అర్ష వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రంగనాథ్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం తక్షణమే జూనియర్ న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు విషయంలో చెరువు చూసి ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ రూ.100 కోట్లు న్యాయవాదుల సంక్షేమ నిధికి మంజూరు చేయాలన్నారు. న్యాయవాదుల సమస్యలపై నాయి శాఖ మంత్రికి తగు సూచనలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జిల్లా కమిటీ రానున్న రోజుల్లో రాష్ట్ర కమిటీ న్యాయవాదల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కలుస్తామన్నారు. సమావేశంలో కోశాధికారి పి.దస్తగిరి, ఇ.రాజేష్ జగదీష్, జి.శ్రీనివాసులు, సుమనారని పాల్గొన్నారు.

పుట్ట రాజగవాయి మఠానికి బియ్యం విరాళం



విశాలాంధ్ర-హెరాళ గుంద: కర్ణాటక రాష్ట్రంలోని గదగ్ పుట్టరాజగవాయి స్వాముల జాతర మహోత్సవం సందర్భంగా భక్తులు 280 క్వింటాల్ బియ్యాన్ని 6 క్వింటాల్ వట్టి మిరపకాయలు భక్తులు విరాళంగా అందించారు. భక్తులు చెల్లించిన మొక్కుబడి బియ్యం, వట్టి మిరప కాయలు, నిత్యవసర సరుకులను వాహనాల్లో తరలించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ స్వామివారి మాటల్లో సంగీతం నేర్చుకునే విద్యార్థులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం రోజు జరుగుతుందని, అందుకోసం బియ్యం సేకరించి తరలిస్తున్నామని అన్నారు. జాతర మహోత్సవం ప్రతి ఏటా జరుగుతుందని, దాని సందర్భంగా ప్రతి ఏటా బియ్యం, బ్యాళ్లు, ఒట్టి మిరపకాయలు నిత్యావసర సరుకులను తీసుకువెళుతున్నామని అన్నారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కోటకందుకూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్, హాస్టళ్లలో తాహసిల్దార్ నజీర్ అహ్మద్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదేశించిన భోజన సదుపాయం, పుస్తకాలు, విద్య బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఆర్.ఐ ప్రసాదు, విఆర్వో జయన్న, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, హాస్టల్ వార్డెన్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 26, జూన్ 2024

విద్యార్థులకు విద్యతోనే మంచి భవిష్యత్తు : సీఐ

విశాలాంధ్ర – నందికొట్కూరు: నేటి విద్యార్థులకు విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, యువత చెడు వ్యసనాలకు బానిసలై తే భవిష్యత్తు అంధకారం అవుతుందని నందికొట్కూరు టౌన్ సిఐ ప్రకాష్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్ రెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ మాదకద్రవాల వల్ల జరుగు అనర్థాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు టౌన్ సిఐ ప్రకాష్ కుమార్ హాజరై మాట్లాడుతూ యువత గంజాయి, హెరాయిన్, గుట్కా, ఖైని, కొకైన్, బ్రౌన్ షుగర్ తదితర మత్తు పదార్థాలకు యువత బానిసలు కారాదన్నారు. యువత మంచి మార్గంలో నడుచుకొని తమ భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. మత్తు పదార్థాలను సరఫరా చేసిన వ్యక్తులపై కఠినమైన పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మత్తుపదార్థాలతోనే జీవితాలను యువత నాశనం చేసుకుంటున్నారని కాబట్టి విద్యలో బాగా రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని ఎవరైనా యువకులు, విద్యార్థుల జీవితాలను ప్రక్క దోవ పట్టించాలని చూస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పట్టణం లో ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చిన యెడల ఇచ్చినా వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బస్ రెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా: మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని 6 , 7, 8, 9 తరగతిలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 6, 7, 8, 9 విద్యార్థులకు మిగిలిన సీట్లకు ఈనెల 29వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ మరియు రెండు పాస్పోర్టులు తీసుకొని వచ్చి ఈనెల 28వ తేదీ లోపు గురుకుల పాఠశాలలో వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ నెల 29 ప్రవేశపరీక్ష ఉంటుందని ఆయన అన్నారు. మార్కులు ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు.

సంక్షేమ హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించండి

- అన్ని వసతి గృహాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయండి
- విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచండి
- హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర – నంద్యాల : జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అత్యవసర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీనివాసులు సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యార్థుల అడ్మిషన్, మౌలిక వసతులపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ ఎ.పద్మజ, అన్ని సంక్షేమ హాస్టళ్ల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లన్నీ భర్తీ చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, త్రాగునీటి సౌకర్యం తదితర వసతుల కల్పనలో అసౌకర్యం కల్పించకుండా అవకాశం ఉన్నంతవరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూలో మార్పులు జరిగినా, ఆహారం కలుషితమైన సంబంధిత వార్డెన్లను నేరుగా విధుల నుండి తొలగింపుకు తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి విపరీతంగా ఉంటుందని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాతల సహకారం లేదా అందుబాటులో ఉన్న నిధులతో మస్కిటో నెట్ లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం హాస్టళ్ల వారీగా వసతుల లేమి, కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల నిర్వహణపై ఇటీవల తాసిల్దార్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించామన్నారు. జిల్లాలో 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, 34 బిసి వెల్ఫేర్ హాస్టళ్ళు, 13 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లు 46 కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలలు, 7 అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, ఆరు జ్యోతిరావు పూలే పాఠశాలలు వున్నాయని వీటి పనితీరుపై ఇటీవల తాసిల్దార్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సమస్యలు గుర్తించామన్నారు. గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హాస్టల్లో ఉన్న స్ట్రెంగ్త్, స్టాఫ్ పొజిషన్, వేకెన్సీ తదితర వివరాల నివేదికలను ఇవ్వాలన్నారు. బొమ్మలసత్రం లోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, ఉయ్యాలవాడలోని హాస్టల్లో టాయిలెట్లు పనిచేయడం లేదని, రన్నింగ్ వాటర్ సరఫరా కావడం లేదని పలు సమస్యలు ఉన్నట్లు నివేదించారని, ఈ విషయంపై హాస్టల్ అధికారులను ఆరా తీయగా సంబంధిత సంక్షేమ అధికారులు ఇచ్చిన సమాధానంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే స్థానంలో మన పిల్లలు ఉంటే ఇలాగే చేస్తామా అని కలెక్టర్ ప్రశ్నించారు. కనీస సౌకర్యాల కల్పనపై జోక్యం చేసుకొని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతులు కల్పించేందుకే మనం ఉద్యోగం చేస్తున్నామని, మనకన్నా తెలివైన వాళ్లు ఉద్యోగాలు లేక బయట తిరుగుతున్నారని ఈ విషయాన్ని గుర్తించి చేస్తున్న వృత్తిలో పనితీరు మెరుగుపరచుకొని బాధ్యతా యుతంగా ఉండాలని సంక్షేమ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని సంక్షేమ వసతి గృహాల్లో తాత్కాలిక సౌకర్యాలకు పాఠశాలల నిర్వహణ నిధుల కింద ఖర్చు చేసి అవసరమైన మరమ్మతులు చేసి మూడు రోజుల్లో నివేదికలను ఫోటోలతో సహా ఇవ్వాలని సంక్షేమ హాస్టళ్ల ఉన్నత అధికారులను ఆదేశించారు. హాస్టళ్లకు ప్రహరీ గోడలు, ఆర్వో వాటర్ ప్లాంట్ లు తదితర పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల ఆహార పదార్థాల సరఫరాకు సంబంధించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇండెంట్ ప్రకారం అన్ని హాస్టళ్లకు ప్రభుత్వం నిర్దేశించిన ఆహార పదార్థాలను సప్లై చేస్తున్నామన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతిరోజు క్లోరినేట్ చేసిన సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలన్నారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు డయేరియా, డెంగ్యూ, ఇతర జ్వరాలపై వివరాలు అడగగా అలాంటి అనారోగ్య సమస్యలు ఏమీ లేవని వార్డెన్లు జాయింట్ కలెక్టర్ గారికి వివరించారు. ప్రతిరోజు విద్యార్థుల సంఖ్యను బట్టి ఆహార పదార్థాల ఇండెంట్ ను ధ్రువీకరిస్తూ ఇవ్వాలని జెసి ఆదేశించారు. ఏ సబ్జెక్టులో విద్యార్థులు బలహీనంగా ఉన్నారో తెలుసుకొని ఆయా సబ్జెక్టులలో స్టడీ అవర్స్ ను పెంచాలన్నారు. ప్రతి హాస్టల్లో విద్యార్థుల కెరియర్ కు సంబంధించిన బుక్స్ లైబ్రరీ తరహాలో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, గురు జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ, విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, అన్ని సంక్షేమ హాస్టల్ల వార్డెన్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సీఐ

విశాలాంధ్ర – పాములపాడు : విద్యార్థిని విద్యార్థులు మాలక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆత్మకూరు సీఐ నాగభూషణ్ మండల కేంద్రంలో మంగళవారం ఏఎన్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మాదకద్రగాలపై స్థానిక ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మకూరు సీఐ నాగభూషణ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అంటే ఖైని, గుట్కాలు, పొగాకు, కొకైన్, హెరాయిన్, బంగిఆకు, వంటి అనేక మత్తు పదార్థాలు వస్తాయని, ఇవి మనసులు తినడం వల్ల గొంతు క్యాన్సర్, చెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్, వంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధులు వచ్చి మనిషి త్వరగా చనిపోతాడని వీడియో ద్వారా చూపించి వివరించారు. ఎవ్వరూ ఈ చెడు వ్యసనాల బారిన పడకుండా, చెడు వ్యసనాలు కలిగిన వ్యక్తులతో తిరిగి అలవాటు చేసుకోకుండా, ఎటువంటి చెడు వ్యసనాలులేని మంచి వారినే స్నేహితులుగా చేసుకోవాలన్నారు. యువతి, యువకులు మాదొక ద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తుకు పునాదిరాళ్ల వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కే.రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత

విశాలాంధ్ర–బనగానపల్లె: వికలాంగురాలకు వీల్‌చైర్ అందించి మానవత్వాన్ని చాటుకున్న బనగానపల్లి కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్ స్టోర్ యాజమాన్యం. బనగానపల్లెలో నివాసము ఉంటూ బనగానపల్లె యుపిఎస్‌లో పనిచేసే మనోహర్ రావు తల్లికి ఇంతక మునుపు యాక్సిడెంట్ జరిగి రెండు కాళ్లు పోగొట్టుకుని, నడవలేని స్థితిలో ఉన్నందున బనగానపల్లె కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్ స్టోర్‌కు చెందిన మారుతి కుమార్, నాగార్జున రెడ్డి కలిసి బనగానపల్లెకు అర్బన్ సీఐ గంటా సుబ్బారావు అద్వర్యంలో వీల్ చైర్‌ని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కోటకందుకూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్, హాస్టళ్లలో తాహసిల్దార్ నజీర్ అహ్మద్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదేశించిన భోజన సదుపాయం, పుస్తకాలు, విద్య బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఆర్.ఐ ప్రసాదు, విఆర్వో జయన్న, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, హాస్టల్ వార్డెన్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

రేపు వినతిపత్రాలు సమర్పించండి..

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు: ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దా రులకు వినతి పత్రాలు సమర్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ రైతు సంఘం నాయకులకు సూచించారు. రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున సకాలంలో నాణ్యమైన విత్తనాలు 90 శాతం సబ్సిడీకే ఇవ్వాలని, రైతులకు పెట్టుబడి సాయం గా ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇవ్వాలన్నారు. సకాలంలో పంట రుణాలు కౌలు రైతులందరికీ కవులు గుర్తింపు కార్డులు, పెట్టుబడి సాయం అందజేయాలని కోరుతూ ఈ నెల 27న అన్ని మండలాల తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని ఆయన తెలిపారు.

కూరగాయల మార్కెట్ సమస్యలు పరిష్కారిస్తాం: టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర – నంద్యాల : పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద గల కూరగాయల మార్కెట్ ని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నిరంజన్ రెడ్డిల సమక్షంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కూరగాయల, నిత్యావసర సరుకులు వ్యాపారస్థులు తమ సమస్యలైన రోడ్లు, వీధి దీపాలు, ట్రాఫిక్, పార్కింగ్, మురుగు నీరు, కాలువల నిర్వహణ లేకపోవడం తదితర వాటిని తన దృష్టికి తీసుకురావడంతో అక్కడికక్కడే ఈ సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డితో చర్చించడం జరిగిందన్నారు. కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో హామీనివ్వడం జరిగిందని, అందులో భాగంగా జేసీ, కమిషనర్‌తో కలిసి పర్యటించి ఆయా సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అతిత్వరలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన ప్రభుత్వ అధికారులు, కూరగాయల వ్యాపారస్తులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి అందరి సలహాలు తీసుకోని నూతన కార్యచరణ రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని వ్యాపారస్థు లకు హామీనిచ్చారు. కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు, నిత్యావసర సరుకుల వ్యాపారస్తులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

విశాలాంధ్ర –అవుకు: ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. వీధులలో నిల్వ ఉన్న నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని నేటి నిల్వలు ఉన్నచో వాటిపై దోమలు వృద్ధి చెంది దోమల కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యాలాంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రజలు సాధ్యమైనంతవరకు తోమతెరలు వాడాలని అన్నారు. వృధా నీటిని రోడ్లపై పోయరాదని అలా చేసే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

విశాలాంధ్ర – ఆదోని : ఆదోని పట్టణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ,హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించా లని బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్, పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి సోమశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భవనాలు లేక , ప్రైవేటు భవనాల్లో అరకోర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. బాలబాలికలు ఉన్న హాస్టల్లో శిథిలా వ్యవస్థకు చేరాయిని తెలియజేశారు. ఇప్పటికైనా పేద బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ఆదోనిలో సంక్షేమ హాస్టల్లో ఏర్పాటు చేస్తారని కోరారు. హాస్టల్ లో సమస్య పైన ఎమ్మెల్యే పార్థసారథి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి చర్చించి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు. మీతో పాటు నేను మార్పుపై కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, సాయి, తేజ, విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మలేరియాతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – చాగలమర్రి : సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ,చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తస్లీమా సుల్తానా తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు, గొడిగనూరు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మలేరియా నివార ణపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ దోమలు కుట్టకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎంపిహెచ్ఈఓలు వెంకటేశ్వర్లు, సుబ్బ రాయుడు, ఎంఎల్‌హెచ్‌పిలు మనీషా, వెంకటమ్మ, ఆరోగ్య కార్యకర్తలు సుభాషిణి, చెంచులక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దేవాలయ మన్యం భూముల కౌలు వేళాల్లో దళితులు పాల్గొనరాదు

- 30 ఏళ్లుగా వేలం పాటలలో పాల్గొంటున్నాం..
- ఇప్పుడు మాపై ఎందుకింత కక్ష సాధింపు
- ఆధిపత్యం కోసం దళితులతో వాగ్వాదానికి దిగిన ఓ వర్గం
- ఇరువర్గాల మధ్య వాగ్వాదం..
- ఆపై ఘర్షణకు పాల్పడిన ఇరువర్గాలు
- ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు
- వేలం పాటలను వాయిదా వేసిన ఈవో

విశాలాంధ్ర – రుద్రవరం: గ్రామంలోని దేవాలయాలకు సంబంధించిన మన్యం భూములకు నిర్వహించే వేలం పాటలలో దళితులు పాల్గొనకూడదని ఓవర్గం పట్టు పట్టింది. గత 30 ఏళ్లుగా వేలంపాటలో పాల్గొంటున్నామని, నేడు దళితులపై కక్ష సాధింపు పనికిరాదని, దళితులుగా పుట్టడం తాము చేసిన నేరమా, వేలం పాటలో పాల్గొనేందుకు మాకు హక్కు లేదా అంటూ ఆ వర్గాన్ని ఈవోను దళితులు ప్రశ్నించారు. ఈ సంఘటన మంగళవారం మండలంలోని పేరూరు గ్రామంలో ఈశ్వర స్వామి, రామస్వామి, ఆంజనేయ స్వామి మన్యం భూములకు దేవదాయ శాఖ అధికారులు వేలం పాటలు నిర్వహిస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మంగళవారం జరిగిన వేలం పాటలలో అధికార పక్షానికి చెందిన వర్గంలో దళితులు కొందరు, వైసీపీ నాయకుల వర్గాలకు చెందిన దళితులు వేలం పాటలలో పాల్గొన్నారు. మీరు అన్యమతం కులస్తులని, మీకు మా దేవాలయంలోకి ప్రవేశించే హక్కు లేదని, అలాంటప్పుడు మీరు వేలంపాటల్లో పాల్గొనడానికి అర్హత లేదని ఆధిపత్యం కోసం పోరాడుతున్న ఓ వర్గం తీవ్రంగా దళితులను వ్యతిరేకించారు. మేము గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఆయకట్టు పనులు చేస్తున్నామని, గ్రామంలో ఏ పండుగ వచ్చినా ఇళ్లలో కుటుంబం, బంధువులతో సంతోషంగా జరుపుకుంటామని, గ్రామంలో పెద్దమ్మకు కూడా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించుకుంటామని, అలాంటిది దళితులపై అన్యమత కులస్తులని తప్పుడు మాటలు మాట్లాడి తమను కించపరిచేలాగా మాట్లాడడం మంచిది కాదని, దళితులను హిందూ దేవాలయాలలో ప్రవేశించకూడదని వేలంపాటలో పాల్గొనకూడదని టిడిపి వర్గానికి చెందినవారు చెప్పడం సరైనది కాదని మండిపడ్డారు. ఎప్పటినుంచో వేలం పాటలో పాల్గొంటున్నామని గ్రామంలోని దేవాలయానికి ఆదాయం పెరిగేందుకు, దేవాలయం అభివృద్ధి చెందేందుకు తాము వేలంపాటల్లో పాల్గొంటున్నామని, ఇప్పుడు తామెందుకు వేలం పాటలో పాల్గొనకుండా వారు కక్ష సాధింపుతో తమను అడ్డుకుంటున్నారని, దీనికి మీరే సమాధానం చెప్పాలని దేవదాయ శాఖ అధికారులను దళితులు ప్రశ్నిస్తుండగా టిడిపి వర్గం వారు దళితులతో మీకేంది సమాధానం చెప్పాలంటూ వాదనకు దిగారు. మీరు, మేము దేవాలయంలోకి లడ్డు తెస్తామని, ఆ లడ్డు తింటే వారిని వేలంపాటలో పాల్గొనేందుకు అనుమతిస్తామని టిడిపి వర్గం వారు ఈవోకు చెప్పారు. టిడిపికి చెందిన మరో వ్యక్తి పాంప్లెట్‌లో ఉన్న అన్యమత కులస్తులు వేలం పాటలో పాల్గొనరాదని ఉన్న అంశాన్ని చదివి వినిపించి అన్యమత కులస్తులు వేలం పాటలో పాల్గొనరాదని చెప్పాలని, అలాగే వారు హిందూ దేవాలయంలోకి ప్రవేశించి వేలం పాటల్లో పాల్గొనాలంటే తాము చెప్పినట్లుగా గ్రామంలో నడుచుకొని వేలంపాటల్లో పాల్గొనవచ్చునని దళితులను వ్యతిరేకించి ఈవోకు కరాకండిగా చెప్పారు. తాము ఈ గ్రామానికి చెందిన వారమే తమను వ్యతిరేకించడం మీకు మంచిది కాదని అంతేకాకుండా దళితులలో ఆయకట్లు కూడా ఉన్నారని అగ్రకులాల వారు ఎవరైనా మరణిస్తే తాము దహన సంస్కారాలలో పాల్గొనాల్సి ఉంటుందని ఏ కార్యక్రమంలో అయినా దళితులు లేకుండా అగ్రకులాల వారు చేపట్టేది లేదని అలాంటప్పుడు తమను వేలంపాటల్లో పాల్గొనరాదని చెప్పడానికి వారెవరని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధిపత్యం కోసం టిడిపి వర్గానికి చెందినవారు తమపై అవమానకరమైన తమను కించపరిచేలాగా చేసి వేలం పాటలో పాల్గొనకుండా చేయాలని చూడడం సరైనది కాదని ఇందుకు వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువర్గాలలో దళితులు ఉన్నా టిడిపి వర్గానికి చెందిన వారు ఈ విషయంపై నోరు మెదపకపోవడం చూస్తుంటే వైసీపీ వర్గానికి చెందిన దళితులు వేలంపాటల్లో పాల్గొనకుండా చేయాలనే కక్ష సాధింపు ఉన్నట్లు అర్థమవుతుందని వైసీపీ వర్గానికి చెందిన దళితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయానికి సంబంధించి ఈవో నరసయ్య మాట్లాడుతూ అన్యమత కులస్తులు అనే అంశం దేవదాయ శాఖ 2015లో జీవో జారీ చేసిందని పాంప్లెట్లో ఉన్న మాట వాస్తవమేనని అయితే గతంలో ఎన్నడూ వేలంపాటల్లో ఈ విషయం ప్రస్తావనకు రాలేదని, తమకు పార్టీలకు సంబంధించిన వర్గాలతో సంబంధం లేదని మన్యం భూములను కౌలుకు వేసుకునేందుకు గ్రామంలోని వారే డిపాజిట్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొన్న వారికే ప్రాధాన్య ఇస్తామని, ఇప్పటికీ డిపాజిట్ చెల్లించిన వారు వేలంపాటలో పాల్గొనవచ్చు అని వచ్చే ఏడాది వేలంపాటల్లో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి వారి ఆదేశాల మేరకు వేలంపాటలు నిర్వహిస్తామని చెప్పి వేలంపాటలు నిర్వహించేందుకు ప్రయత్నించిన టిడిపి వర్గానికి చెందినవారు ససేమీరా అంటూ వినిపించుకోకుండా దళితులు అన్యమత కులస్తులని వారు వేలంపాటలో పాల్గొనరాదని వేలంపాటల్లో దళితులు పాల్గొనకుండా చేయాలని పట్టుబట్టారు. ఈ సంఘటనపై టిడిపి, వైసిపి వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని అది కాస్త ఆ చిలికి, చిలికి గాలివానగా మారి ఇరువర్గల మధ్య ఘర్షణ నెలకొంది. ఈ ఘర్షణలో టిడిపి వైసిపి వర్గాలు పరస్పర దాడులకు పాల్పడడంతో ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంతో వ్యవహరించి ఇరువర్గాలను చెదరగొట్టారు. దీంతో సమస్య సద్దుమణిగింది. గతంలో కాంగ్రెస్ వర్గం టిడిపి వర్గం, గత పది సంవత్సరాల నుండి వైసీపీ, టిడిపి వర్గాలు వేలంపాటలలో పాల్గొంటున్నా ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోలేదని, ప్రశాంతంగా వేలంపాటలు నిర్వహించుకుండే వారిని గ్రామస్తులు తెలుపుతున్నారు. టిడిపి వర్గానికి చెందినవారు గ్రామంలో ఆధిపత్యం కోసం వైసిపి నాయకులు కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నట్లు వైసిపి నాయకులు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. తాము జీవోలో ఉన్న విషయంపై దేవదాయ శాఖ అధికారులను ప్రశ్నించామని, దీంతో వైసిపి వర్గమే తమపై దాడులకు పాల్పడం జరిగిందని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. వేలం పాటలో ఘర్షణ వాతావరణం నెలకొని దాడులు చేసుకోవడంతో వేలంపాటలను వాయిదా వేశామని త్వరలోనే ఎప్పుడు వేలంపాటలు నిర్వహించేది తెలియజేస్తామని ఈవో తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంతో గ్రామస్తులు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వేలం పాటలో జరిగిన ఘర్షణపై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్కు చేరుకొని టిడిపి వర్గానికి చెందిన వారు వైసిపి వారిపై ఫిర్యాదు చేశారని అలాగే వైసిపి వర్గానికి చెందిన దళితులు టిడిపి వర్గంపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గ్రామంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు.